# అగ్ని ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన






- ఇల్లందు , అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆందోళన చెందకుండా నివారణ చర్యలపై దృష్టి సారించాలని ఇల్లందు ఫైర్ స్టేషన్ అధికారులు రామారాజు , నాగరాజు, మాల్సుర్ సూచించారు .మండల పరిధిలోని ఏ హెచ్ ఎస్ బో జ్జాయిగూడెం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనసరి నాగమణి అధ్యక్షతన ఇల్లందు ఫైర్ స్టేషన్ అధికారులు రామారాజు , నాగరాజు, మాల్సుర్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఫైర్ అయ్యేటప్పుడు ఏ విధంగా ఆర్పాలి, అదేవిధంగా అడవులలో కానీ, ఇంట్లో కానీ ఏ విధంగా ఫైర్ అవుతుందో దాన్ని ఎలా ఆర్పాలి అనే దానిపై అవగాహన కల్పించారు. వంట గదిలో వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ ద్వారా ఖాళీ ప్రదేశాల్లో మంటలు చెలరేగినప్పుడు ఆర్పే విధానాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. జాగ్రత్తలు పాటిస్తూ మంటలను అదుపులో అదుపు చేసే విధానాలను విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా ప్రాక్టికల్గా మన ఇంట్లో ఫైర్ అయితే ఏ విధంగా ఆర్పాలె అనేసి విద్యార్థులకు చూపించడం జరిగింది. అదేవిధంగా ఎక్కడైనా ఫైర్ అయినప్పుడు మాకు సమాచారం ఇవ్వాలంటే 101 నెంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇస్తే అక్కడికి చేరుకొని మంటలు ఆర్పేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఫైర్ గురించి విద్యార్థులకు వారు కొన్ని ప్రశ్నలు అడగగా విద్యార్థులు చక్కగా సమాధానం చెప్పారు. దీంతోపాటు వాళ్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి శాంత, సాములు, వి వెంకటేశ్వర్లు, జి కృష్ణ సుజాత, జ్యోతి, రాందాస్ సరేష, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.